క్లుప్తంగా

ఏసు నామకరణ ఆలయం సందర్శన



మేడికొండూరు: మండలంలోని సిరిపురంలో ఆదివారం ఏసునామకరణం ఆలయ వార్షికోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార హాజరయ్యారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కందుల సిద్ధయ్య, ఎంపీపీ మన్నవ స్వప్నరాజేష్, బీవీ సుబ్బారెడ్డి, మన్నవ రాజేష్, రన్నుహుస్సేన్, అబ్దుల్లా, పిల్లి సుధీర్, జోసఫ్ రెడ్డి పాల్గొన్నారు.

త్రైతసిద్ధాంత భగవద్గీత పుస్తకాలు పంపిణీ

ఫిరంగిపురం: మండలంలోని వేములూరిపాడు, ఫిరంగిపురం గ్రామాల్లో ఆదివారం త్రైతసిద్ధాంత ఆదికర్త ప్రబోధానంద యోగీశ్వరుల ధర్మప్రచారంలో భాగంగా త్రైత సిద్ధాంత భగవద్గీత పుస్తకాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా త్రైతసిద్ధాంత ఇందూజ్ఞాన వేదిక ప్రబోధసేవాసమితి(చిలుకలూరిపేట) కమిటీ అధ్యక్షుడు వై.వీరాంజనేయులు, సమితి సభ్యులు ఎ.వెంకటరావు, వెంకటేశు, పి.గంగయ్య పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి



ఫిరంగిపురం: మండలంలోని గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ షేక్ షహేలానర్గీస్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా పలు గ్రామాల కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దాసరి అనూరాధ, ఈఓపీఆర్డీ నిర్మలా కుమారి, ఈసీ ప్రభాకర్, పాల్గొన్నారు.

నేడు ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు

తాడేపల్లి రూరల్: సీతానగరం ప్రభాత ఆంజేయ స్వామి దేవస్థానంలో సోమవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు గోపి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రోజు స్వామి వారికి ఉదయం 6.30 గంటల నుండి స్వామి వారికి మన్యసూక్త పూర్వక పంచామృత అభిషేకాలు, అనంతరం 11 గంటలకు లక్ష నాగవల్లీ దళార్చన కార్యక్రమాలు, 3వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటల నుంచి సహస్రనామ పూజలు, 11 గంటలకు అన్నసమారాధన జరుగుతాయని, భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించి తరించాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

గ్రూప్-2 అభ్యర్థులకు ర్యాంకర్లతో ఉచిత అవగాహన

గుంటూరు ఎడ్యుకేషన్: టీఎస్పీఎస్సీ త్వరలో నిర్వహించనున్న గ్రూప్-2 పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు యువ గ్రూప్-2 ర్యాంకర్లతో ఉచిత అవగాహన తరగతుల్ని ఈనెల 4 నుంచి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ పి. కృష్ణప్రదీప్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ గ్రూప్-2 అధికారులు ఎస్.రాజు (ఎంపీవో), ఆనంద్‌కుమార్ (ఏసీటీవో), సాయి స్ఫూర్తి (ఏఎస్వో), శాలిని (ఏసీటీవో), శ్రీలతా రెడ్డి (ఏఎంవీఐ) తదితరులు పాల్గొనే సదస్సులో పాలిటీ, చరిత్ర, తెలంగాణ మూవ్‌మెంట్, సోషల్ స్ట్రక్చర్ తదితర సబ్జెక్టులపై విశ్లేషణాత్మక అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. గ్రూప్-2కు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని,వివరాలకు 91332 37733, 040-35052121 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

హరికథా భాగవతార్‌కు సత్కారం

తెనాలి: పట్టణంలో జరుగుతున్న ఎన్టీఆర్ శత జయంత్యుత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో జరిగిన సభలో ఎన్టీఆర్‌కు సంబంధించిన వివిధ అంశాలపై కంచర్ల ఏడుకొండలు, దేవిశెట్టి భాస్కర్ ప్రసంగించారు. సమీక్షకులతోపాటు స్థానిక హరికథా భాగవతార్, రంగస్థల కళాకారుడు నరాలశెట్టి సాంబశివరావును సత్కరించారు. వెంపటి సత్యనారాయణ, మాదల కోటేశ్వరరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, అజీజ్, రాధా కృష్ణమూర్తి, కంచర్లనాగభూషణం పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

తెనాలిటౌన్: నూతన సంవత్సరం సందర్భంగా కొల్లావారి వీధిలోని మహాత్మా సేవాశాంతి ఆశ్రమంలో వృద్ధులకు ఆదివారం డాక్టర్ దొండపాటి నాగమనోజ్ఞ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ వాసులకు మిఠాయిలు అందజేశారు. కార్యక్రమంలో డి.వి.ప్రసాద్, సాయి లక్ష్మి ప్రజ్ఞ, వి.కార్తీక, వి.గిరిధర్, సీతారామయ్య, ఆశ్రమ నిర్వాహకులు వజ్రాల రామలింగాచారి, వై.కోటేశ్వరరావు, చుక్కా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్‌దారుల ఆనందం







తాడేపల్లి, మంగళగిరిలో పెరిగిన పెన్షన్‌ను అందజేస్తున్న వలంటీర్లు

మంగళగిరి: పెన్షన్‌దారులు ఈనెల నుంచి రూ.2,750 అందుకుంటుండటంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పలువురు వృద్ధులు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత పెన్షన్ రూ.2వేల నుంచి రూ.3వేల వరకూ పెంచుకుంటూ పోతానని మాట ఇచ్చిన సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ పెంచి తమను సగౌరవంగా సమాజంలో జీవించేలా చేస్తున్న తమ ఇంటి పెద్ద కుమారుడిగా నిలిచాడని పలువురు వృద్ధులు, దివ్యాంగులు పేర్కొన్నారు.

మేడికొండూరులో పింఛన్ల పంపిణీ..

మేడికొండూరు: ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత వైఎస్సార్ సీపీకే దక్కుతోందని జెడ్పీటీసీ సభ్యుడు కందుల సిద్దయ్య, ఎంపీపీ మన్నవ స్వప్నరాజేష్ అన్నారు. ఆదివారం పెన్షన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్.బాజి, బీవీ సుబ్బారెడ్డి, మన్నవ రాజేష్, ఉడతా ప్రభాకర్, రాజేంద్రప్రసాద్, నాగేశ్వరరావు, మగ్బుల్, నాగుల్ మీరా పాల్గొన్నారు.

పేదల్లో సంతోషం నింపడమే లక్ష్యం

మేడికొండూరు: పేదల్లో సంతోషం నింపడమే వైఎస్సార్ సీపీ లక్ష్యం అని తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. మండలంలోని వరగానిలో ఆదివారం పెన్షన్లు పంపిణీని ప్రారంభించారు. శ్రీదేవి మాట్లాడుతూ పేదల పక్షపాతి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిగా పేర్కొన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి కోట్లాది రూపాయల నిధులు



వరగానిలో పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి



సీఎం జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పెన్షన్‌దారులు



మేడికొండూరులో ఫెన్షన్లు పంపిణీచేస్తున్న జడ్పీటిసి సిద్దయ్య, యంపిపి స్వప్నరాజేష్

హెచ్చించి పలురకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. కార్యక్రమంలో గ్రామసర్పంచి సానికొమ్ము యలమందారెడ్డి, వైస్ ఎంపీపీ భవనం రాజశేఖరరెడ్డి, ఈఓపీఆర్డీ పెద్దింటి రవికుమార్ పాల్గొన్నారు.

తాడేపల్లి రూరల్: పెంచిన పెన్షన్ కానుకను ఆదివారం వలంటీర్లు పంపిణీ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా గతనెల డిసెంబర్ 2022 ఒకటవ తేదీన 47,219 పెన్షన్ దారులు ఉండగా, 2023 జనవరి1వ తేదీ నాటికి వారి సంఖ్య 48,667 కు పెరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా మంగళగిరి అర్బన్, రూరల్, తాడేపల్లి రూరల్, దుగ్గిరాల మండలంలో పెన్షన్ దారులు 1448 కొత్తగా గుర్తించారు. వారికి కూడా వలంటీర్లు ఇంటింటికి వెళ్లి పెరిగిన పెన్షన్ 2750 రూపాయలు అందజేశారు. గతం ప్రభుత్వంలో కొత్త పెన్షన్ ఇవ్వాలంటే ఆ గ్రామంలో ఎవరైనా చనిపోతేనే కొత్త పెన్షన్లు అందించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా వలంటీర్ల ద్వారా లబ్ధిదారులను గుర్తించి పెన్షన్ అందజేయడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకుని..



సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ పెంచారు. తమ లాంటి వృద్ధులకు ఈ వయసులో పెన్షనే జీవనాధారంగా గుర్తించి పెన్షన్ పెంచి ఇస్తున్న ముఖ్యమంత్రికి ఆశీస్సులు. ప్రతి వృద్ధురాలికి పెద్ద కొడుకుగా నిలిచి పెన్షన్ పెంచి ఇస్తున్న జగన్ మోహన్‌రెడ్డి రానున్న రోజుల్లో అధికారంలో ఉండి వృద్ధులను ఆదుకోవాలి.

– గేరా శివకుమారి, మంగళగిరి

పింఛన్ పెంచడం హర్షణీయం



ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులను, దివ్యాంగులను ఆదుకుంటూ పెన్షన్ పెంచడం హర్షణీయం. పెన్షనే జీవనాధారంగా బతికే మా లాంటి వృద్ధుల సంక్షేమాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి జగన్ మరలా అధికారం చేపడితే వృద్ధులను ఆదుకుంటాడు. పెన్షన్ పెంపుతో వృద్ధుల జీవితాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాడు.

– పినపాటి మల్లేశ్వరి, మంగళగిరి

6న గ్రూప్-1 ప్రిలిమినరీ ఉచిత ఆన్‌లైన్ నమూనా పరీక్ష

గుంటూరు ఎడ్యుకేషన్: ఏపీపీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు సన్నద్ధమతున్న అభ్యర్థులకు 6న ఉచిత ఆన్‌లైన్ నమూనా పరీక్ష నిర్వహిస్తున్నట్లు పొన్నూరు రోడ్డులోని టార్గెట్ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ అన్నపురెడ్డి ఉషారాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జనరల్ స్టడీస్ పేపర్-1, మధ్యాహ్నం పేపర్-2 మోడల్ పరీక్షలు ఆన్‌లైన్ ద్వారా జరుగుతాయని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు గ్రూప్-1 హాల్ టికెట్, మొబైల్ నంబరుతో తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. గూగుల్ ప్లేస్టోర్ నుంచి టార్గెట్ ఐఏఎస్ అకాడమీ ఆంధ్ర యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని, వివరాలకు 9030562728, 9440989629 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

నేడు నగరపాలక సంస్థలో స్పందన

నెహ్రూనగర్: ప్రజల నుంచి స్థానిక సమస్యలపై అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమం సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానికంగా పరిష్కారం కాని సమస్యలపై నేరుగా తమకు అర్జీలు అందజేయవచ్చని ఆమె సూచించారు. సచివాలయాల్లోనూ ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు స్పందన జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

10న ధర్మసత్రం దుకాణాల వేలం

తెనాలి: దేవదాయ, ధర్మదాయ శాఖ పరిధిలో స్థానిక బోసురోడ్డులోని కాకుమాను శంకరుని ధర్మసత్రానికి చెందిన 12, 14 దుకాణాలను మూడేళ్ల అద్దె లైసెన్సుతో సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించనున్నారు. దేవదాయ అధికారుల సమక్షంలో ఈనెల 10వ తేదీ ఉదయం 11 గంటలకు జరిగే ఈ వేలంలో ఆసక్తి గలవారు పాల్గొనవచ్చని ధర్మసత్రం కార్యనిర్వహణాధికారి మండెపూడి పానకాలరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



నూతన సంవత్సర కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి



నూతన సంవత్సరం సందర్భంగా తాడేపల్లి చర్చిలో ప్రార్థనలు చేస్తున్న భక్తులు



చినకాకాని షైన్ ఆనంద శరణాలయంలో బాలబాలికలతో కలసి కేకు కట్ చేస్తున్న నిర్వాహకులు

మంగళగిరి: కోటి ఆశలు.. కొంగొత్త ఆశయాలతో నగర ప్రజలు నూతన ఏడాదికి ఘనంగా స్వాగతం పలికారు. పాత ఏడాది మిగిల్చిన జ్ఞాపకాలతో సరికొత్త లక్ష్యాలతో కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టారు. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా ప్రజలంతా సంబరాల్లో మునిగిపోయారు. కొత్త ఏడాది అందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు. 2022కి వీడ్కోలు... 2023కు స్వాగతం చెబుతూ ఆనంద డోలికల్లో తేలిపోయారు. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ కేకలు వేస్తూ కేకులు కట్ చేసి ఆటపాటలతో ఎంజాయ్ చేస్తూ కొత్త సంవత్సరాన్ని నిండు మనస్సుతో ఆహ్వానించారు. మరో వైపు అర్ధరాత్రి నుంచే మహిళలు ఉత్సాహంతో ఇళ్ల ముందు వాకిళ్లను రంగు రంగుల ముగ్గులతో అందంగా తీర్చిదిద్దారు.

ఎమ్మెల్సీ మురుగుడు కార్యాలయంలో...

నగరంలోని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావును ఆయన కార్యాలయంలో పలువురు నగర ప్రముఖులు, అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు ఆదివారం కలసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు కేకు కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ సుంకర రఘుపతిరావు, వివిధ రంగాల ప్రముఖులు బుల్లా శ్రీనివాసరావు, సుంకర చరణ్, కదం రాంబాబు, సుంకర బాబు, కొదమల కుమార్ పాల్గొన్నారు. నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నూతన సంవత్సర కేకును నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి షేక్ సలీమ్ కట్ చేశారు. నగర పరిధిలోని చినకాకాని షైన్ ఆనంద శరణాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. కేకును షైన్ ఫౌండేషన్ చైర్మన్ డీజీ నాయక్, శరణాలయం నిర్వాహకురాలు సంధ్యారాణి కట్ చేసి బాలబాలికలు మిఠాయిలు పంచిపెట్టారు.



ఎమ్మెల్సీ హనుమంతరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు

తాడికొండ: గుంటూరులోని ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో కలిసి కేకును కత్తిరించి సంబరాలు నిర్వహించారు. పలువురు అధికారులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ తన నివాసంలో కార్యకర్తలు నాయకులతో కలసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, పలు మండలాల అధికారులు, సిబ్బంది ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ, రూరల్ ప్రాంతాల్లోను దుగ్గిరాల మండల పరిధిలోను ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా చర్చిలలో, దేవాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆదివారం నిర్వహించారు. పలు చర్చిలలో పాస్టర్లు వచ్చిన భక్తులకు వాక్యాములు అందజేసి, ప్రార్థన చేశారు. దేవాలయాల్లో నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరులోని శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం వద్ద కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తుల వచ్చారు.

లారీ అదుపు తప్పి ఒకరి మృతి

తాడేపల్లి రూరల్: మంగళగిరి– తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని కుంచనపల్లి నుంచి తాడేపల్లికి వెళ్లే సర్వీస్‌రోడ్‌లో లారీల పార్కింగ్ ప్రదేశంలో ఆదివారం రాత్రి ఓ లారీ అదుపు తప్పింది. మంగళగిరి వైపు నుంచి సర్వీస్‌రోడ్‌లో అతివేగంగా వస్తున్న లారీ జాతీయ రహదారి వద్ద లారీలు పార్కింగ్ చేసే ప్రాంతంలో డివైడర్ పై ఉన్న యాచకుడిని గుద్దడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం సర్వీస్‌రోడ్‌లో ముందుగా వెళుతున్న కారును గుద్దుకుంది. దీంతో వారికి స్వల్పంగా గాయపడ్డారు. రోడ్డు పక్కనే పార్క్ చేసిన మరో కారును ఢీకొట్టి 11 కేవీ విద్యుత్ స్తంభానికి ఆనుకుని నిలిచిపోయింది. లారీ స్తంభాని ఢీకొట్టి ఉంటే పెను ప్రమాదం జరిగి ఉండేదని స్థానికులు చెబుతున్నారు. లారీ అతివేగంగా రావడమే కారణమని, లారీ నడిపే వ్యక్తి మద్యం తాగి ఉన్నట్లు సమాచారం. ప్రమాదం విషయం తెలుసుకున్న తాడేపల్లి ఎస్ఐ రమేష్ ఘటనా స్థలానికి వెళ్లి మృతిచెందిన వ్యక్తి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంగళగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు.

జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

కత్తెర సురేష్ కుమార్



కంతేరు(తాడికొండ): ప్రతి పేదవాడికి అండగా నిలుస్తూ వారి అవసరాలు తీరుస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. ఆదివారం నూతన సంవత్సరం పురస్కరించుకొని పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సర్పంచి బెజ్జం మహేష్ బాబుతో కలసి వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండ్ల పున్నారావు, నాయకులు తాళ్ల శివనాగరాజు యాదవ్, ఎంపీటీసీ వలపర్ల కల్పన, సొసైటీ అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు సదానందరెడ్డి, పాములపాడు సర్పంచి బిక్కి శివరామకృష్ణ, మాదాసు ఏసురత్నం, ఇన్‌చార్జి ఎంపీడీవో బిక్కి మహేష్ బాబు, ఈఓపీఆర్డీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మద్యం మత్తులో వివాదం : వ్యక్తి మృతి

పట్నంబజారు: మద్యం మత్తులో జరిగిన వివాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన నగరంలో చోటు చేసుకుంది. కొత్తపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కేవీపీకాలనీకి చెందిన రాయ మణికంఠ (25) హోటళ్లలో పనిచేస్తూ జీవనం సాగిస్తుంటాడు. వ్యసనాలకు బానిసగా మారిన అతడు ఇంటికి వెళ్లకుండా నిత్యం రోడ్లపైన ఉంటుంటాడు. ఈ క్రమంలో గతనెల 31వ తేదీ రాత్రి మద్యం తాగి జీజీహెచ్ పక్కన ఉన్న బస్‌స్టాప్‌లో నిద్రించాడు. ఈక్రమంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులతో వివాదం జరిగింది. దీంతో ఆ ఇద్దరు కలిసి పక్కనే ఉన్న రాళ్లు తీసుకుని మణికంఠ తలపై తీవ్రంగా కొట్టి గాయపరిచడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిందితుల కోసం గాలిస్తున్న తెలిపారు.

కొత్త సంవత్సరం వచ్చింది.. ఆనందం తెచ్చింది

- పలు ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు, కేక్ కటింగ్‌లు
- ఉన్నతాధికారులకు శుభాకాంక్షలు చెప్పిన సిబ్బంది

గుంటూరు మెడికల్: నగరంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకల సందడి నెలకొంది. గుంటూరులోని ఏపీ ఎన్జీవో జిల్లా కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు, కార్యదర్శి శెట్టిపల్లి సతీష్‌కుమార్‌కు పలువురు యూనియన్ నేతలు మొక్కలు, పూలబొకేలు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఏపీ ఎన్జీవో నేతలు కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి, జాయింట్ కలెక్టర్ రాజకుమారి, ఇరిగేషన్ ఎస్ఈ ఉమామహేశ్వరరావు, జిల్లా రిజిస్ట్రార్ శైలజ, డీఈఓ శైలజ, డీఎంహెచ్ఓ డాక్టర్ సుమయఖాన్, డీపీఓ కేశవరెడ్డి, ఇన్‌చార్జి ఆర్డీ డాక్టర్ యాస్మిన్‌లను మర్యాదపూర్వకంగా కలసి, పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

గుంటూరు వెస్ట్: జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డికి జిల్లా అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి, జీఎంసీ కమిషనర్ కీర్తి చేకూరి, డీఆర్వో చంద్రశేఖరరావు, గుంటూరు ఆర్డీఓ ప్రభాకరరెడ్డి, కలెక్టరేట్ ఏఓ పూర్ణచంద్రరావు, జెడ్పీ సీఈఓ డాక్టర్ జి.శ్రీనివాసరెడ్డి, డ్వామా పీడీ యుగంధర్ కుమార్, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, డీఎస్ఓ పద్మశ్రీ , హౌసింగ్ పీడీ సాయినాథ్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భాస్కర నాయుడు, లలిత, మెప్మా పీడీ వెంకట నారాయణ, బీసీ కార్పొరేషన్ ఈడీ దుర్గాబాయి, సీపీఓ శేషశ్రీ , జిల్లా వ్యవసాయాధికారి ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ అబ్దుల్ రఫీఖ్, వార్డు సచివాలయాల జిల్లా అధికారి మోహన్‌రావు, పంచాయతీరాజ్ ఎస్ఈ బ్రహ్మయ్య, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, జీఎంసీ అదనపు కమిషనర్ పి.రోజా, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.



కలెక్టర్ వేణుగోపాలరెడ్డికి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఏపీ ఎన్జీవో నేతలు



సిబ్బందితో కలసి కేక్ కట్ చేయిస్తున్న గుంటూరు నగర కమిషనర్ కీర్తి చేకూరి



కేక్ కట్ చేస్తున్న ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్

డీపీఓలో నూతన సంవత్సర వేడుకలు

నగరంపాలెం: జిల్లా పోలీస్ కార్యాలయం (డీపీఓ)లోని స్పందన హాల్‌లో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కొత్త సంవత్సర కేక్–2023ను జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్ హాఫీజ్ కట్ చేసి, పలువురికి శుభాకాంక్షలు తెలిపారు.

నగరపాలక సంస్థ కార్యాలయంలో..

నెహ్రూనగర్: నూతన సంవత్సరంలో ప్రతి ఉద్యోగి ఆనందంగా జీవించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆకాంక్షించారు. ఆదివారం నూతన సంవత్సర వేడుకలను కమిషనర్ చాంబర్‌లో నిర్వహించారు. అదనపు కమిషనర్ పెద్ది రోజా, డెప్యూటీ కమిషనర్లు టి. వెంకటకృష్ణయ్య, బి. శ్రీనివాసరావు, సీపీ మూర్తి, సీఎంఓహెచ్ డాక్టర్ విజయలక్ష్మి, మేనేజర్ వెంకట్రామయ్య పాల్గొన్నారు.